


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక - 177 గురువారం 2 అక్టోబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




పాఠకులకు, శ్రేయోభిలాషులకు, తెలుగు రాష్ట్రాల ప్రజలకు దసరా శు భాకాంక్షలు

నేడు దసరా పర్వదినం సందర్భంగా పత్రికా కార్యాలయానికి సెలవు. కావున రేపు (శుక్రవారం 3-10-2025) సంచిక వెలువడదు . పునర్దర్శనం శనివారం..

## జూబ్లీహిల్స్ ఎన్నికపై
# సిఎం రేవంత్ కసరత్తు

- సిఎంతో మంత్రులు, పిసిసి చీఫ్ భేటీ
- గెలుపు గుర్రాల అవకాశాలతో జాబితాకు సిఎం ఆదేశం



**హైదరాబాద్,అక్టోబర్ 1(జర్నలిస్ట్ వార్త):** : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించిన కసరత్తును కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌తో పాటు జూబ్లీహిల్స్ ఎన్నిక షెడ్యూల్ కూడా వస్తుంది కాబట్టి.. కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థి ఎంపికపై ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగానే ఈరోజు ఉదయం సీఎం రేవంత్ రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ భేటీ అయ్యారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికల అభ్యర్థులతో పాటు జూబ్లీహిల్స్ అభ్యర్థిపై చర్చ జరిగింది. ఈ నెల 6న ఏఐసీసీలో స్క్రీనింగ్ కమిటీ సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలో స్క్రీనింగ్ కమిటీ సమావేశంకు ముందే అభ్యర్థుల ఎంపికను పూర్తి





చేయాలని సీఎం ఆదేశించారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. దీనిపై నివేదిక ఇవ్వాలని ముగ్గురు మంత్రులకు ఆయన సూచించారు. తాజా రాజకీయ పరిస్థితులను వివరిస్తూ.. నివేదికలో అభ్యర్థుల పేర్లు, వివరాలు ఉండాలని పేర్కొన్నారు. గెలుపు గుర్రాన్ని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నిలబెట్టాలన్న కోణంలోనే నివేదిక ఉండాలని సీఎం పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికశాతం స్థానాలను కైవసం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ అంశంలో ఇన్‌ఛార్జ్ మంత్రులతోపాటు ఎంపీల భాగస్వామ్యంతో వెళ్లాలని సూచించారు.

మిగతా2లో...

# కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం

57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం
ఎపిలో నాలుగు,తెలంగాణకు నాలుగు మంజూరు




## ఆర్ఎస్ఎస్ ఒక సంస్థ కాదు..
# ఒక నిర్మాణాత్మక శక్తి

- నేషన్ ఫస్ట్ ఆర్ఎస్ఎస్ నినాదం
- దేశ సేవలో ఎప్పుడూ ముందే...
- శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోడీ వెల్లడి



**న్యూఢిల్లీ, అక్టోబర్ 1(జర్నలిస్ట్ వార్త):** : భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ఉన్న భారతదేశానికి చొరబాటుదారుల నుంచి ముప్పు పొంచి ఉందని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. వీరి వల్ల అంతర్గత భద్రతతోపాటు మత సామరస్యం ఆపదలో పడే అవకాశం ఉందన్నారు. బుధవారం న్యూఢిల్లీలో బీఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మిగతా2లో...




# కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు తీపివార్త

**3 శాతం డిఏ పెంపునకు కేబినేట్ ఆమోదం**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 1(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం శుభవార్త చెప్పింది. దీపావళి కానుకగా కరవు భత్యాన్ని 3 శాతం పెంచేందుకు కేంద్ర క్యాబినెట్ మిగతా2లో...

## బంగాళాఖాతంలో
# అల్పపీడనం

**ఉభయ తెలుగు రాష్ట్రాలకు వర్షసూచన**




**విశాఖపట్టణం,అక్టోబర్ 1(జర్నలిస్ట్ వార్త):** : :ఏపీ, తెలంగాణ రాష్ట్రాలను వరుణుడు ఏమాత్రం వదిలిపెట్టడం లేదు. మొన్నటి వాయుగుండం ప్రభావం పూర్తిగా తగ్గక ముందే.. మరో అల్పపీడనం కదలికలు ప్రారంభించింది. ఇది వాయుగుండంగా మారే అవకాశముందని, వచ్చే నాలుగు రోజులపాటు రెండు రాష్ట్రాల్లోనూ వర్షాలు తప్పవని వాతావరణశాఖ హెచ్చరిం చింది. గత కొన్ని నెలలుగా ఏపీ, తెలంగాణలో వర్షాలే ప్రధాన సమస్యగా మారాయి. కాలం మారినా వానలు మాత్రం ఆగడంలేదు. కొన్నిచోట్ల కుండపోతగా కురుస్తూ జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఇటీవల బంగాళాఖాతంలోని వాయుగుండం కారణంగా రెండు మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిశాయి. ఇప్పుడు మళ్లీ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. విపత్తుల నిర్వహణ సంస్థ సమాచారం ప్రకారం,

మిగతా2లో...

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

- 2028లో అధికారంలోకి వస్తాం
- బిసి రిజర్వేషన్లపై చిత్తశుద్ధిలేని కాంగ్రెస్
- మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్



**కరీంనగర్,అక్టోబర్ 1(జర్నలిస్ట్ వార్త):** : : కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడంతోపాటు 2028 లో తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల

మిగతా2లో...



## కేసీఆర్ రైతుబంధు పాలన
# స్వర్ణయుగం

- ఎక్స్ వేదికగా కెటిఆర్ వెల్లడి

**హైదరాబాద్,అక్టోబర్1:** తెలంగాణలో 2014 నుంచి పదేళ్ల కాలంలో రైతుల బలవన్మరణాలు తగ్గాయన్న జాతీయ నేర గణాంక విభాగం నివేదికపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తన అధికారిక సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్ ద్వారా స్పందన మిగతా2లో...

## బిసి హక్కుల కోసం
# బిఆర్ఎస్ ఉద్యమించాలి

- వచ్చేయేడు లక్షమందితో బతుకమ్మ నిర్వహిస్తా
- స్థానిక ఎన్నికలపై గందరగోళం తొొగించాలి: కవిత

**హైదరాబాద్, అక్టోబర్ 1(జర్నలిస్ట్ వార్త):** బతుకమ్మ వేడుకల సందర్భంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. చింతమడక నుంచి లండన్ వరకు బతుకమ్మను తీసుకెళ్లిన అనుభవం ఉందని గుర్తుచేసిన ఆమె, ప్రస్తుతం తెలంగాణలో సోయి లేని ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. బతుకమ్మ నిమజ్జనంలో సీఎం పాల్గొనడం ఆహ్వానించదగ్గ విషయమేనని పేర్కొన్న కవిత, అయితే గిన్నిస్ రికార్డ్ కోసం బతుకమ్మను వాడుకోవడం ఎందుకని ప్రశ్నించారు. కేవలం పది వేల మంది మహిళలతో బతుకమ్మ నిర్వహించి అవమాన పరిచారని ఆరోపించారు. వచ్చే సంవత్సరం లక్ష మంది మహిళలతో



బతుకమ్మ జరిపి గిన్నిస్ రికార్డులో స్థానం సంపాదిస్తామని కవిత ప్రకటించారు. బీసీ కులగణన చేపట్టినప్పుడు తప్పు అన్నారు, కానీ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల జీవో ఇచ్చిన వెంటనే కేసులు వేశారని కవిత విమర్శించారు. రేవంత్ రెడ్డి సన్నిహితులే ఈ కేసులు వేశారని ఆమె ఆరోపించారు.

మిగతా2లో...



# కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు తీపివార్త

(మొదటి పేజీ తరువాయి)

ఆమోద ముద్ర వేసింది. ఈ మేరకు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం వెల్లడించారు. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ (అం)ను కేంద్రం సవరిస్తూ ఉంటుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు పరిహారంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ కరవు భత్యాన్ని అందజేస్తారు. 3శాతం పెంపు నిర్ణయంతో 55 శాతంగా ఉన్న డీఏ 58 శాతానికి చేరనుంది. 49 లక్షలమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 69 లక్షల మంది పింఛనుదారులు లబ్ది పొందనున్నారు. ఇదిలాఉంటే.. దసరా, దీపావళి సందర్భంగా రైల్వే ఉద్యోగులకు బోనస్ చెల్లించేందుకు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. 78 రోజుల వేతనాన్ని 'ఉత్పాదకతతో ముడిపడిన బోనస్' (ఖఒః) రూపంలో చెల్లించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో మొత్తం 10.91 లక్షల మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ డీఏ పెంపుతో పాటు క్యాబినెట్ మరికొన్ని నిర్ణయాలు తీసుకుంది. రూ.5,863 కోట్లతో 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. అలాగే రూ.11,440 కోట్లతో పప్పుధాన్యాల స్వయం సమృద్ధికి ఆమోదం ఇచ్చింది.

# కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం

**/న్యూఢిల్లీ, అక్టోబర్ 1(జర్నలిస్ట్ వార్త):** : ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా.. దేశవ్యాప్తంగా 57 నూతన కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో తెలంగాణకు నాలుగు, ఆంధ్రప్రదేశ్‌కు నాలుగు కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేసింది. వీటి నిర్మాణానికి కేంద్రం రూ.5,863 కోట్లు కేటాయించినట్లు సమాచారం. ఆంధప్రదేశ్‌లో.. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మంగ సముద్రం, .కుప్పం మండలంలోని బైరుగానిప్లలె, .శ్రీకాకుళం జిల్లాలోని పలాస, .రాజధాని అమరావతిలోని శాఖమూరు ప్రాంతాల్లో ఈ కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. తెలంగాణలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం, ములుగు జిల్లా కేంద్రం(గిరిజన ప్రాంతం), .జగిత్యాల జిల్లా - రూరల్ మండలం చెల్గల్, వనపర్తి జిల్లా - నాగవరం శివార్ ప్రాంతాల్లో విద్యాలయాలను కేంద్రం ఏర్పాటు చేయనుంది. మొదటిసారిగా అన్ని 57 కేంద్రీయ విద్యాలయాలను జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా మూడు సంవత్సరాల ప్రాథమిక ప్రీ-ప్రైమరీ తరగతులైన బాలవాటికలను కలిగి ఉంటాయి.

# జూబ్లీహిల్స్ ఎన్నికపై సిఎం రేవంత్ కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా సమావేశమై ఈ అంశంపై చర్చించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, తుమ్మల జిల్లా ఇన్‌ఛార్జిలుగా ఉన్నారు. టికెట్ ఆశిస్తున్న అభ్యర్థుల జాబితాను సిద్ధం చేయాలని జిల్లా ఇన్‌ఛార్జిలకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అలానే గెలుపు కోసం అనుసరించే ప్రణాళికలను కూడా సిద్ధం చేయాలని సూచించారు. ఇక్కడ బీసీ అభ్యర్థిని రంగంలోకి దించుతారా? లేదా ఓసీకి అవకాశం ఇస్తారా? అన్నది ఇంకా క్లారిటీ లేదు. బీసీ కోటాలో అంజాన్ కుమార్ యాదవ్, నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్ రేసులో ఉన్నారు. రెడ్డి కోటలో సీఎస్ రెడ్డి, రంజిత్ రెడ్డిలు ఉన్నారు.

# కేసీఆర్ రైతుబంధు పాలన స్వర్ణయుగం

(మొదటి పేజీ తరువాయి)


తెలియజేశారు. కేసీఆర్ రైతుబంధు పాలన రైతులకు స్వర్ణయుగమనే విషయం మరోమారు రుజువైందని ఆయన పేర్కొన్నారు. అప్పటి ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, ప్రాజెక్టులవల్ల 2014 నుంచి 2023 మధ్య తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు గణనీయంగా తగ్గాయని కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని తెలిపారు. 2014లో తెలంగాణలో రైతులు, కౌలుదారులు, రైతు కూలీల ఆత్మహత్యల సంఖ్య 1,347గా ఉన్నదని, అదే 2023లో ఆ ఆత్మహత్యల సంఖ్య 56కు తగ్గిందని కేటీఆర్ చెప్పారు. అంటే 96 శాతం తగ్గుదల నమోదైందని అన్నారు. దేశంలోని రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ వాటా 2014లో 10.9 శాతం ఉంటే.. 2023 నాటికి అది 0.51 శాతం తగ్గిందని తెలిపారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పరిస్థితి తారుమారైందని విమర్శించారు. రెండేళ్లలోనే 700 మందికిపైగా అన్నదాతల ఆత్మహత్యలు నమోదయ్యాయని ఆందోళన వ్యక్తంచేశారు.

# బిసి హక్కుల కోసం బిఆర్ఎస్ ఉద్యమించాలి

(మొదటి పేజీ తరువాయి)

బీసీ హక్కుల కోసం బీఆర్ఎస్ ఉద్యమం చేస్తే మంచిదని సూచించారు. బీజేపీ నేత ఈటెల రాజేందర్‌పై కూడా కవిత ఘాటు కామెంట్స్ చేశారు. ఎవరూ పోటీ చేయొద్దంటూ బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. ఈటెల వ్యాఖ్యలు వ్యక్తిగతవేనా? లేక బీజేపీ పార్టీ స్టాండ్‌నా? అని ప్రశ్నించారు. మహారాష్ట్రలా ఎన్నికలు రద్దవుతాయని ఈటెల చెప్పడం కోర్టులను ప్రభావితం చేసే ప్రయత్నమేనని ఆమె విమర్శించారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును పాస్ చేసినప్పటికీ, వర్గీకరణ వారీగా రిజర్వేషన్లు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని కవిత వ్యాఖ్యానించారు. ఈ నెల 8న కోర్టు తీర్పు వచ్చిన తర్వాత మా కార్యాచరణను ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగు తాయో లేదో ఇంకా క్లారిటీ లేదని, పోటీపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ పనులను ప్రభుత్వం చేపట్టడం స్వాగతించదగ్గదని పేర్కొన్నారు.

# మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి (73) కన్నుమూత



**హైదరాబాద్,అక్టోబర్ 1(జర్నలిస్ట్ వార్త):** :ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కొద్దిసేపటి క్రితం ఏఐజీ ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధప డుతున్నారు. ఎల్లుండి సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో దామోదర్ రెడ్డి అంత్యక్రియలు జరుగుతాయి. ఐదు సార్లు ఎమ్మెల్యేగా, ఒక సారి మంత్రిగా పనిచేసిన పనిచేసారు. తుంగతుర్తి, సూర్యాపేట నియోజక వర్గాల నుంచి ప్రాతినిధ్యం వహించారు.

# మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి మాతృ వియోగం

## - సంతాపం తెలిపిన కెటిఆర్

**హైదరాబాద్,అక్టోబర్ 1(జర్నలిస్ట్ వార్త):** బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాతృమూర్తి చర్లకోల లక్ష్మమ్మ మరణించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ విషాద సందర్భంలో లక్ష్మారెడ్డికి, వారి కుటుంబ సభ్యులందరికీ కేటీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లక్ష్మమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు.

# ఆర్ఎస్ఎస్ ఒక సంస్థ కాదు..
# ఒక నిర్మాణాత్మక శక్తి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా రూ.100 నాణెంతోపాటు పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు. ఆర్ఎస్ఎస్ అనేది ఒక సంస్థ కాదని.. వ్యక్తిత్వ వికాసం ద్వారా దేశ నిర్మాణం కోసం పాటు పడే శక్తి అని అభివర్ణించారు. నేను అనే అహాన్ని వీడి.. మనం అనే సామూహిక భావన వైపు నడిపించే ప్రయాణమే ఆర్ఎస్ఎస్ అని వివరించారు. ఆర్ఎస్ఎస్‌కు అనేక అనుబంధ సంస్థలు ఉన్నా.. వాటి అంతిమ లక్ష్యం ఒక్కటేనని.. జాతీయతే అగ్రస్థానమని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ అనుబంధ సంస్థల మధ్య వైరుధ్యాలు ఉండవని పేర్కొన్నారు. సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గేవార్ దేశ నిర్మాణంతోపాటు స్వాతంత్ర్య పోరాటం కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు. ఇక స్వాతంత్ర్యం అనంతరం ఆర్ఎస్ఎస్‌పై అనేక దాడులు జరిగాయని.. వాటన్నింటినీ తట్టుకుని నిలబడిందని ప్రధాని మోదీ తెలిపారు. శతాబ్ది ఉత్సవాలు జరుపుకొంటున్న ఆర్ఎస్ఎస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు ఆర్ఎస్ఎస్ కృషి చేస్తోందన్నారు. అసత్యంపై సత్యం, అన్యాయంపై న్యాయం, అధర్మంపై ధర్మం గెలుస్తుందన్నారు. 'నది తన ప్రవాహంతో అనేక భూముల్లో పచ్చదనం పెంచుతుంది. నదీ ప్రవాహంలా ఆర్ఎస్ఎస్ కూడా ప్రజలకు సేవ చేస్తోంది. విద్య, వైద్యం, రైతులకు అనేకవిధాలుగా సంఘ్ సేవలు అందిస్తోంది. మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తోంది. ఆర్ఎస్ఎస్ చేసే ప్రతి పనిలో నేషన్ ఫస్ట్ అనేది కన్పిస్తోంది. గతంలో సంస్థ స్ఫూర్తిని అణచివేసేందుకు తప్పుడు కేసులు బనాయించడం, నిషేధించడం వంటి అనేక ప్రయత్నాలు జరిగాయి. అయినా ఆర్ఎస్ఎస్ అన్నింటినీ తట్టుకొని నిలబడింది' అని మోదీ పేర్కొన్నారు. అనేక సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ ఈ సంస్థ నేటికీ బలంగా నిలబడిందన్నారు. అవిశ్రాంతంగా దేశానికి, సమాజానికి సేవ చేస్తోందన్నారు. వారి ప్రయత్నాలు దేశంపై ఉన్న భక్తి, త్యాగం, నిబద్ధతకు నిదర్శనమన్నారు. తాజాగా విడుదల చేసిన రూ.100 నాణెంపై ఓవైపు జాతీయచిహ్నం.. మరోవైపు భారతమాత చిత్రం ఉంటుందన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో మన కరెన్సీపై భరతమాత ఉండటం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. మరోవైపు ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భందా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయులను చొరబాటుదారుల నుంచి రక్షించేందుకే డెమొగ్రఫిక్ మిషన్ చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించిన సంగతి తెలిసిందే. అదీకాక వచ్చే ఏడాది బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి పాలనా పగ్గాలు చేపట్టాలని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అడుగులు వేస్తున్నారు. ఆ క్రమంలో ముస్లింలు అధికంగా ఉన్న బంగ్లాదేశ్ నుంచి ఓట్ల కోసం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ మమతా బెనర్జీ చొరబాటుదారులను ప్రోత్సహిస్తున్నారని ప్రధాని మోదీ గతంలో విమర్శించిన విషయం విదితమే.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమమధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ అల్పపీడనం వాయువ్య దిశగా కదిలి గురువారానికి వాయుగుండంగా బలపడనుంది. శుక్రవారం ఉదయానికి ఇది దక్షిణ ఒడిశా ? ఉత్తరాంధ్ర తీరాలను తాకే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఆంధప్రదేశ్‌లో వారం రోజులపాటు వర్షాలు కురుస్తాయని అంచనా. ముఖ్యంగా పార్వతీపురం మన్యం, అల్లూరి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, నెల్లూరు, తిరుపతి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఏలూరు, కృష్ణా జిల్లాల్లోనూ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాగల 12 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. అనంతరం తీవ్ర వాయుగుండంగా మారి .. ఎల్లుండి ఉత్తర కోస్తా, దక్షిణ ఒడిశా మధ్య తీరం దాటే అవకాశముందని పేర్కొంది. దీని ప్రభావంతో ఇవాళ విజయనగరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, యానాం, కోనసీమ, ఉభయగోదావరి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశముందని అధికారులు వెల్లడించారు. ఇవాళ ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, అల్లూరి, మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందన్నారు. మత్స్యకారులు నాలుగు రోజుల పాటు వేటకు వెళ్లవద్దని సూచించారు. తీర ప్రాంతాల్లోని అన్నిపోర్టులకు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మరోవైపు తెలంగాణలోనూ మూడు నుంచి నాలుగు రోజుల వరకు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, గురువారం, శుక్రవారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో ఆయన మాట్లాడారు. హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కేంద్రం రూ.40 వేల కోట్ల విలువైన ఎరువులను రాయితీపై ఇస్తుందని, ఎరువుల కొరతను అడ్డుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం.. కేంద్రంపై నెట్టడం సరికాదన్నారు. బీసీ రిజర్వేషన్లకు తాము కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. అయితే కాంగ్రెస్ చిత్తశుద్ధితో పనిచేయడం లేదన్నారు. తెలంగాణ రాష్టంలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో.. రాష్టంలోని ప్రధాన పార్టీలన్నీ ఎన్నికలకు రంగం సిద్ధం చేశాయి. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తమ పార్టీ బలహీనంగా లేదని,



బలంగా ఉందని.. రానున్న స్థానిక ఎన్నికల్లో నెం.1గా నిలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. రామచందర్ రావు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై అధికార పార్టీపై విమర్శలు చేశారు. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశ్యం జీవోలో లేనందున 42 శాతం రిజర్వేషన్లకు తాము మద్దతు ఇస్తున్నామని ఆయన తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వం ముందు నుండి నాటకాలు ఆడుతోందని ఆయన అన్నారు. అలాగే గవర్నర్, బీజేపీ అడ్డుకుంటున్నాయని ఆరోపించిందని, అయితే ఇప్పుడు జీవోను ఎలా జారీ చేశారని ఆయన ప్రశ్నించారు. ఈ జీవోను గతంలోనే ఇచ్చి ఉంటే సమస్య ఇంతవరకు వచ్చేది కాదని రామచందర్ రావు అభిప్రాయపడ్డారు. తమ పార్టీ ఎన్నికలకు పూర్తిగా సిద్ధంగా ఉందని రామచందర్ రావు ప్రకటించారు. స్థానిక ఎన్నికలపై కోర్టులకు వెళ్లిన వారికే ఆ విషయం తెలుసునని, తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీకి బలం బాగా పెరిగిందని, గత ఎన్నికల్లో ఓటింగ్ శాతం కూడా పెరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈసారి స్థానిక ఎన్నికల్లో తాము అత్యధిక స్థానాలు గెలుచుకుని నంబర్ వన్ పార్టీగా నిలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# సమర్థంగా స్థానిక ఎన్నికల నిర్వహణ


## • నూతన డిజిపిగా బాధ్యతలు చేపట్టిన శివధర్ రెడ్డి



**హైదరాబాద్,అక్టోబర్ 1(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని నూతన డిజిపిగా బాద్ధయలు స్వీకరించిన శివధర్ రెడ్డి తెలిపారు. మాకు బలమైన జట్టు ఉంది. క్షేత్రస్థాయిలో సాంకేతికతను వినియోగించుకుంటాం అన్నారు. రాష్ట్రంలో పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరగా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతామని నూతన డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. నూతన డీజీపీగా ఆయన లక్డీకపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. వేద మంత్రాలతో డీజీపీ కార్యాలయంలోకి ఆయన్ను పండితులు ఆహ్వానించారు. తెలంగాణ 6వ డీజీపీగా 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి శివధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణ డీజీపీగా అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. పోరాట మార్గం వీడేందుకు సిద్ధమని ఇటీవల నక్సల్స్ నేత లేఖ రాశారు. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని వారిని కోరుతున్నాం. మావోయిస్టుల సిద్దాంతాలు ఆచరణలో విఫలమయ్యాయని భావిస్తున్నాం. లొంగిపోయిన వారికి అన్ని రకాలుగా అండగా ఉంటాం. రాష్ట్రంలో పోలీసుస్టేషన్ల సంఖ్య కంటే పోలీసుల్లో నైపుణ్యాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటాం. పోలీసు శాఖ ప్రత్యేక విభాగాల్లోని ఖాళీలను నిపుణులతో భర్తీ చేస్తాం అని డీజీపీ తెలిపారు. తెలంగాణలో శాంతి భద్రతలు కాపాడం మా మొదటి కర్తవ్యం. తెలంగాణ అభివృధికి, పెట్టుబడులు రాకకు లా అండ్ ఆర్డర్ ఎంతగానో దోహదపడుతుంది. మా ముందు ఉన్న లక్ష్యం స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించడం. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవడండి. మావోయిస్టులపై నమోదు అయిన కేసులు విషయంలో సానుకూలంగా వ్యవహరిస్తా. మావోయిస్టుపై వేధింపులు ఉండవు. ప్రభుత్వం ముందు మీరు ఆత్మసమర్పణ చేసుకోండి, ముందుకు రండి. మావోయిస్టు పార్టీ నుండి బయటికి రండి. మావోయిస్టు పొలిట్ బ్యూరో సుజాత ఇటీవలే మావోయిస్టు పార్టీని వీడారు. వేణుగోపాల్ ఇచిన స్టేట్మెంట్ జగన్ ఖండించారు. మావోయిస్ట్ నేత జగన్ ఇచిన స్టేట్మెంట్ అందరూ చూసాం. వీరి మధ్యలో సమస్యలు ఉన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం మావోయిస్టులకు అందించాల్సిన బెనిఫిట్స్ అందిస్తాం.

# డిసెంబర్‌లో పుతిన్ భారత్ పర్యటన

## • కేంద్రప్రభుత్వ వర్గాల వెల్లడి



**న్యూఢిల్లీ, అక్టోబర్ 1(జర్నలిస్ట్ వార్త):**

రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ డిసెంబర్‌లో భారత్‌లో పర్యటించనున్నారు. ప్రతి ఏటా జరిగే శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు డిసెంబర్ 5-6 తేదీల్లో భారత్‌కు రానున్నారు. సుంకాలతో అమెరికా విరుచుకుపడుతున్న వేళ.. భారత్-రష్యా సంబంధాలు మరింత బలోపేతమవుతున్న క్రమంలో తాజా పర్యటన మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. భారత్‌లో పుతిన్ పర్యటన ఉంటుందని జాతీయ భద్రతా సలహా దారు అజిత్ డోభాల్ ఈ ఆగస్టులో మాస్కో పర్యటన సందర్భంగా ప్రకటించారు. రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ కూడా పర్యటన ఉంటుందని గత వారం ధ్రువీకరించినప్పటికీ తేదీలు వెల్లడించలేదు. డిసెంబర్ 5, 6 తేదీల్లో పర్యటన ఉంటుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ప్రధాని మోదీ, పుతిన్‌లు గత ఏడాది రెండు సార్లు భేటీ అయ్యారు. జులైలో ఇరుదేశాల శిఖరాగ్ర సమావేశంలో భాగంగా ప్రధాని మోదీ రష్యాకు వెళ్లారు. అక్టోబ రేలో బ్రిక్స్ సదస్సు సందర్భంగా కజాన్‌లో మరోసారి వీరిద్దరూ సమావేశమయ్యారు. ఇటీవల చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సులో పుతిన్-మోదీలు భేటీ అయి పలు అంశాలపై చర్చించారు.

# చికెన్ సిండికేట్ దోపిడీ...!

## వైరాలో పురుడు పోసుకున్న నయా దందా..

**డోన్ లో వారు కోసిందే కోడి..**

**చెప్పిందే రేటు.**

**రూరల్ రేటుతో పోల్చితే..**

**కేజీ కి 50 రూపాయలు అధిక ధర.**

**చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు..**



**ఖమ్మం బ్యూరో/అక్టోబర్2(జర్నలిస్ట్ వార్త):** మాంసాహారంలో చికెన్ అంటే ఎక్కువమంది ప్రజలకు మక్కువ ఎక్కువే... మటన్ కొనే స్తోమత లేని మాంసాహార ప్రియులు చికెన్ కొనుగోలు చేసేందుకు షాప్ కి వెళ్తే.. అక్కడ పెట్టిన బోర్డు రేటు కొండెక్కి కూర్చుంటుంది... చికెన్ డిమాండ్ ను ఆసరా తీసుకొని వైరాలో చికెన్ సెంటర్ ల వ్యాపారులు నయా దందాకు తెర లేపారు... డోన్లో వారు కోసిందే కోడి... చెప్పిందే రేటుగా నూతన వరవడికి శ్రీకారం చుట్టారు.. చికెన్ వ్యాపారులంతా సిండికేట్గా ఏర్పడి ఉన్న రేటు కన్నా ఎక్కువ ధరలకు చికెన్ విక్రయిస్తున్నారు.. వైరాలో అమ్మే రేటు.. ఒకసారి పరిశీలిస్తే మరి ఎక్కడా లేని విధంగా ఉందనే విషయంపై ఆరోపణలు వినిపిస్తున్నాయి.. వైరా మండల పరిధిలోని గ్రామాలోని చికెన్ షాపుల్లో వెక్కిరించే ధరను వైరా సిండికేట్ ధరలను పోలిస్తే దాదాపు 40 నుండి 60 రూపాయలు ధర అధికంగా చికెన్ను అమ్ముతున్నారు . మండల పరిధిలోని జింకలగూడెం, రెబ్బవరం గొల్లపూడి, పాలడుగు గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో చికెన్ ధర సామాన్యులకు అందుబాటులో ఉంటుంది. వైరాలో సిండికేట్ ఏర్పాటు కాగా.. ఆ ధర కు రెక్కలు వచ్చాయి. పేద మధ్యతరగతి కుటుంబాల చికెన్ ప్రియులు వైరాలో ధరలను చూసి నివ్వెర పోతున్నారు. వారానికి రెండు మూడు సార్లు చికెన్ విక్రయించే వినియోగదారుడు కేవలం వారానికి ఒక్కసారి మాత్రమే కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని పలువురు చికెన్ ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సిండికేట్ ఏర్పడి అధిక ధరలకు చికెన్ అమ్మకాలు జరుపుతున్నప్పటికీ.. అధికారులు చూసీచూన్నట్లుగా వ్యవహరిస్తున్నారని కేవలం మున్సిపాలిటీ పరిధిలోని వైరా పట్టణంలో ఈ పరిస్థితి నెలకొనడం. మున్సిపాలిటీ కమిషనర్ సైతం వాటిపై దృష్టి సారించక పోవడం తో వారి ఆగడాలకు అదుపు లేకుండా పోయింది. గ్రామాల్లో చికెన్ షాపులు వద్ద పెట్టిన బోర్డు రేటుతో వైరా షాపులు వద్ద రేటుకు 40 నుంచి 60 రూపాయలు వరకు అధిక ధర కనిపిస్తుందని.నిత్యవసరంగా మారిన చికెన్ ధరల విషయంలో.అధికారులు పట్టించుకోకపోవడంతో వారి పనితీరుపై వినియోగదారులు విమర్శలు గుప్పిస్తున్నారు. చెప్పిందే ధర గా మారిన చికెన్ సిండికేట్ ను.. తీసివేయాలని గ్రామాల్లో అమ్మకాలు జరిపే రేటు ప్రకారమే పట్టణాల్లో చికెన్ విక్రయించాలని వినియోగదారులు కోరుతున్నారు.

### సిండికేట్ పద్ధతితో పేదోడికి నష్టం..

**పూర్ణ కంటి రామారావు.**

**ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.**

చికెన్ సిండికేట్ వల్ల పేదవాడికి నష్టం జరుగుతుంది. వాటిపై అధికారుల పర్యవేక్షణ లేదు.. సిండికేట్ పద్ధతిని తీసివేయాలి.. నాణ్యమైన చికెన్ తో పాటు సామాన్యుని కి అందుబాటు ధరలో అమ్మకాలు జరపాలి.. అధికారులు చర్యలు తీసుకోవాలి..

### గ్రామాల్లో ఒక రేటు.. సిండికేట్ లో అధిక రేటు ..

**యామాల గోపాలరావు..**

**సిపిఐ పార్టీ వైరా మండల కార్యదర్శి.**

చికెన్ ధర రోజుకు ఒక రేటు పలుకుతుందని.. గ్రామాల్లో రేటు.పట్టణాల్లో సిండికేట్ గా ఏర్పడిన చికెన్ ధర అధికంగా ఉంది.ఇష్టం వచ్చినట్లుగా అధిక ధరలకు విక్రయిస్తున్నారు.. అధికారుల పర్యవేక్షణ కరువైంది.. సిండికేట్ పద్ధతిని రద్దు చేయాలి.హెూల్సేల్ రేట్ కు రిటైల్ రేటుకు ధర తేడా 70 నుంచి 100 రూపాయలు ఉంటుంది..

### సంబంధిత అధికారులు స్పందించాలి..

గ్రామాల్లో అధిక రేటు కోమకాలు చేస్తున్న షాపులపై సంబంధిత అధికారులు తనిఖీ చేసి ప్రజలు కు మేలు రకమైన సేవలు అందించాలని కోరుచున్నారు.

# దుర్గ మాత అమ్మవారిని దర్శించుకున్న పీసీసీ సభ్యులు పెండెం రామానంద్



**నర్సంపేట/అక్టోబర్ 1(జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట పట్టణానికి చెందిన జనతా యూత్ క్లబ్ ఆధ్వర్యంలో దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలు బుధవారం నాటికి 10వ రోజుకు చేరిన సందర్భంగా దుర్గామాత అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పంబి వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోక వేద ప్రకాష్, లైన్ నితీష్, చెన్నాబోయిన సాయి శ్రావణ్ దాస్, సామల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# పుల్లయ్య బంజర రోడ్లో అంగరంగ వైభవంగా శ్రీ దేవి శరన్నవరాత్రులు



**కల్లూరు/అక్టోబర్1(జర్నలిస్ట్ వార్త):** కల్లూరుమున్సిపాలిటీ పరిధిలోని పుల్లయ్య బంజరు రోడ్ లో శ్రీదేవి శరన్నవ రాత్రులలో భాగంగా బుధవారం బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. దేవి శరన్నవరాత్రుల బతుకమ్మ సంబరాలు సందర్భంగా స్వామి వారికి నిత్య ప్రసాదాలు నిమిత్తం రూ,70,116 రూపాయలు పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ (అధినేత) పోట్రు ప్రవీణ్ వారి కుటుంబ సభ్యులు కమిటీ సభ్యులకు అట్టి వితరణను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రవీణ్ హాజరయ్యారు అనంతరం ఆయనకు కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ప్రతి సంవత్సరం పెనుబల్లి కల్లూరు తదితర మండలాలలో ప్రవీణ్ సేవా కార్యక్రమాలలో తన వంతు సమాజ సేవా చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవచ్చెయ్యడం గొప్పవిషయం మని ప్రజలు, భక్తులు ప్రవీణ్ నుకు అభినందనలు తెలిపారు.

# ఎన్నికల హామీలను విస్మరించిన పాలక పార్టీల అభ్యర్థులను ఓడించాలి

**స్థానిక ఎన్నికల్లో వామపక్ష సామాజిక శక్తులతో కలిసి పోటీకి సిద్ధం -ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**




**నర్సంపేట/అక్టోబర్2(జర్నలిస్ట్ వార్త):** ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసి వచ్చే వామపక్ష సామాజిక అభ్యుదయ శక్తులతో కలిసి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, జిల్లా వ్యాప్తంగా అవకాశం ఉన్న ప్రతి చోట పోటీ చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు, ప్రజలు ప్రలోభాలకు గురి కాకుండా నీతి నిజాయితీ స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన అభ్యర్థులను ఎన్నుకునేందుకు సిద్ధపడాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు.నర్సంపేట ఎంసిపిఐ(యు) డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం డివిజన్ సహాయ కార్యదర్శి కామ్రేడ్ కొత్తకొండ రాజమౌళి అధ్యక్షతన నర్సంపేటలోని ఓంకార్ భవన్ లో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనా ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల సమస్యలు పెరిగిపోయి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక సంస్థలకు ప్రభుత్వం కనీస నిధులు కూడా విడుదల చేయడం లేదని దాంతో స్థానిక సంస్థలు నిర్వీర్యంగా మారిపోయాయని ఈక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికలు నోటిఫికేషన్ రావడం ఆహ్వానించదగిందని గ్రామాల్లో ప్రజలు ఓటర్లు డబ్బు మద్యం లకు లొంగకుండా చిత్తశుద్ధి కలిగి అవగాహన కలిగిన అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వామపక్ష సామాజిక అభ్యుదయ శక్తులతో కలిసి పోటీ చేసేందుకు సమయత్త%శ% కావాలని కోరారు. సీజనల్ వ్యాధుల బారినపడి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే అన్ని గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో హామీలు ఇచ్చి విస్మరించిన పాలక పార్టీలకు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే షెడ్యూల్ తొమ్మిది లో చేర్చాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను ఎన్నికల ఆయుధంగా ఉపయోగించుకోవడం సిగ్గుచేటన్నారు.

డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో సమావేశాలు గురించి పోటీ చేసే అభ్యర్థులను ఎంపిక చేసి ఆమోదం కోసం పై కమిటీ పంపాలని కోరారు. గ్రామాల్లో పేరుకపోయిన సమస్యల పరిష్కారానికి నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న నాగెల్లి కొమురయ్య ఎల్లబోయిన రాజు గాజుల వెంకటయ్య మహమ్మద్ అల్లి సాబ్ బుడిమే సురేందర్ బత్తిని కుమారస్వామి కర్నే సాంబయ్య జన్ను రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ సీటుసాధించిన నందినికి సత్కారం



**కల్లూరు/అక్టోబర్1(జర్నలిస్ట్ వార్త):** మండలపరిధిలో పెద్దకోరుకొండి గ్రామం లో వేమిరెడ్డి నందిని కాకతీయ మెడికల్ కాలేజ్ ఎంబిబిఎస్ సీటు సాధించినందుకు బుధవారం మాజీ జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్.వారి నివాసానికి వెళ్లి శాలువాతో ఘనంగాసత్కరించిన అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రజాప్రతినిధులు జాస్తి వెంకటేశ్వరరావు, వేమిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, తాళ్లూరి శ్రీనివాసరావు, చింతలపూడి బారిష్టర్, మచ్చ రామారావు, దేవభక్తుని వీరరాఘవ చౌదరి,చిట్టిబాబు, పుల్లయ్య, లక్ష్మణ్, కిషోర్, కృష్ణ, పసుపులేటి వెంకటేశ్వరరావు ఉన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

**బీఆర్ఎస్ నాయకుడు పిన్నింటి దేవేందర్ రెడ్డి**



**నర్సంపేట/అక్టోబర్2 (జర్నలిస్ట్ వార్త):** క్రీడలతోనే శారీరకంగా మానసికంగా ఉల్లాసం కలుగుతుందని మహేశ్వరం గ్రామ బీఆర్ఎస్ నాయకుడు పిన్నింటి దేవేందర్ రెడ్డి అన్నారు.మహేశ్వరం వార్డ్ కార్యాలయంలో కబడ్డీ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్లో పాల్గొని గెలుపొందిన విజేతలకు బుధవారం గ్రామ బీఆర్ఎస్ నాయకుడు పిన్నింటి దేవేందర్ రెడ్డి,గ్రామ మాజి సర్పంచ్ మిడిమాలపు మధు నగదు బహుమానం ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ప్రతీఒక్కరు క్రీడల్లో పాల్గొనాలన్నారు. తద్వారా శారీరకంగా దృఢంగా ఉండటానికి దోహదపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజి వార్డ్ సభ్యులు భూస రాజు,యూత్ సభ్యులు దార సతీష్,మేడి రంజిత్,కావాటి రాకేష్,కబడ్డీ టోర్నమెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఐకమత్యత విజయాలకు దిక్సూచి

**.అభినందన సభలో ఎన్పిడిసిఎల్ ఘనపూర్ డిఈ రాంబాబు**

**.జిల్లా స్థాయిలో మొదటి బహుమతి అందుకున్న విద్యుత్ ఉద్యోగులు -.ఉద్యోగులను సన్మానించిన డిఈ రాంబాబు**




**స్టేషన్ ఘన్పూర్/అక్టోబర్1 (జర్నలిస్ట్ వార్త):** ఉద్యోగుల ఐకమత్యత విజయాలకు దిక్సూచి అని ఎన్పిడిసిఎల్ ఘనపూర్ డిఈ ఎలిసెట్టి రాంబాబు అన్నారు. స్టేషన్ ఘనపూర్ డివిజన్ టౌన్ పరిధిలోని విద్యుత్ ఉద్యోగులతో బుధవారం ఎన్పిడిసిఎల్ ఘన పూర్ డిఈ ఎలిశెట్టి రాంబాబు, జిల్లా ఎస్ఈ నిర్వహిం చిన జిల్లా స్థాయి బతుకమ్మ సంబరాల్లో ఘనపూర్ డివిజన్ ఉద్యోగుల బతుకమ్మకు మొదటి బహుమతి రావడంతో అభినందన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఈ రాంబాబు ఉద్యోగులను సన్మానిం చారు. ఈ సందర్భంగా డిఈ గారు మాట్లాడుతూ ఘన పూర్ డివిజన్ పరిధిలోని విద్యుత్ ఉద్యోగుల ఐకమ త్యం వల్లే ఎన్నో విజయాలు సాధించి అవార్డులు, బహుమతులు పొందగలుగుతున్నామని అన్నారు.ఈ పరంపర ఎప్పటికీ ఇలాగే కొనసాగాలనికోరారు. ఉద్యో గులు విధులు నిర్వహిస్తూనే తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలు పాటిస్తూ ఆదర్శంగా నిలువడం అభినందనీయమని కొనియాడారు. జిల్లాలోని బతుక మ్మ వేడుకల్లో మొదటి బహుమతి రావడానికి నిరంత ర సేవలు అందించిన ప్రతీ ఉద్యోగికి ప్రత్యేక జ్ఞాపికను ఇచ్చి షాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్య క్రమంలో ఏడిఈ ఘనపూర్ పాల్వాయి రణధీర్ రెడ్డి, ఏఈ టెక్నికల్ ఎం శ్వేత తోపాటు కె విశ్వ సాహితీ, పి శంకర్, జి లక్ష్మినారాయణ, శివకుమార్,ఏ రణధీర్ రావ్, బి సత్తయ్య, రాకేష్, సబ్ ఇంజనీర్లు సాధన, మన్విత, హరిత, రాంబాబు, వినీత్ రెడ్డి, రామకృష్ణ, జేఏఓలు అర్చన, నర్సింహా రెడ్డి, వీరస్వామి, జనార్ధన్, నాగేందర్ సీనియర్ అసిస్టెంట్ లక్ష్మి, బి రాజ్ కుమార్, మొహమ్మద్ ఫయాజ్, మహేందర్,సుకేష్ జూనియర్ అసిస్టెంట్ దేవికా, వెంకటేశ్వర్లు,ల క్ష్మణ్, రమణాచారి, ఎడ్ల రాజేందర్, లకావత్ రమాచారి, వాసం శ్రీధర్, బైరోజు రమేష్, అన్వర్ పాష, యుగేందర్, అల్లావుల రాము, అమర్, సిద్దు, సతీష్, రజిత, అరుణ, అశోక్, ప్రణయ్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ వార్త



# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**రాయపర్తి/అక్టోబర్2(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని మైలారం గ్రామానికి చెందిన పట్టపురం బిక్షపతి ఇటీవల కాలుకు గాయమై హాస్పిటల్ లో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా బుధవారం బాధ్యత కుటుంబాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత టిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,ఫౌండేషన్ ప్రతినిధిలు లేతకుల మధుకర్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, లేతకుల మహేందర్ రెడ్డి,బైరు యాకన్న, బాధ సారయ్య, కోలా సంపత్, బొమ్మినేని సురేందర్ రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తూ పట్టుబడ్డ యువకులు



**రాయపర్తి/అక్టోబర్2(జర్నలిస్ట్ వార్త):** రాయపర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గంజాయి తరలిస్తూ ముగ్గురు యువకులు బుధవారం పట్టుబడ్డారు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కేశపురం గ్రామానికి చెందిన చిలువుల భరత్(20),జోగు కార్తీక్(20),కొండూరు గ్రామానికి చెందిన రాపోలు రమేష్ (21) ఒకే ద్విచక్ర వాహనంపై వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై అనుమానస్పదంగా తిరుగుతూ ఉండగా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించి వారిని తనిఖీ చేయగా వారి వద్ద నుండి 180 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకొని వారిని అదుపులోకి తీసుకొని స్టేషన్కు తరలించారు.యువకుల వద్ద నుండి మూడు సెల్ ఫోన్లు,ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాస రావు,ఎస్ఐ రాజేందర్ లు తెలిపారు.జానీ అనే వ్యక్తి తప్పించుకొని పారిపోయినట్లు తెలిపారు.

# ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి




**రాయపర్తి,అక్టోబర్2(జర్నలిస్ట్ వార్త):** మండలంలో జరగబోయే జడ్పిటిసి,ఎంపీటీసీ,గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని తహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో జి కిషన్ కోరారు.బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు కార్యదర్శులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు మండలంలోని అన్ని రాజకీయ పార్టీలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల నియమావళి పాటించి అందరూ సహకరించాలని అన్నారు గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలలో రోడ్లు బస్టాండ్ ల వద్ద గోడలకు ఎలాంటి పార్టీలకు సంబంధించిన రాతలు పెయింటింగ్స్ వేయరాదు అన్నారు ఈ సమావేశంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి మందపురి మహేందర్ బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు గజవెల్లి ప్రసాద్ బిజెపి నాయకులు ఎనగందుల శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లైన్మెన్ జలెందర్ రెడ్డి సేవలు మరువలేనివి

### .నివాళులు అర్పించిన 327యూనియన్ నాయకులు



**స్టేషన్ ఘన్పూర్/అక్టోబర్1 (జర్నలిస్ట్ వార్త) :** ఎన్పిడిసిఎల్ బచ్చన్నపేట లైన్మెన్ మెతుకు జలెందర్ రెడ్డి మృతి చెందగా 327 యూనియన్ నాయకులు బుధవారం భౌతిక దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రసిడెంట్ నీలం ఐలేష్ మాట్లాడుతూ యూనియన్ చురుకైనా నాయకున్ని కోల్పోయిందని, కార్మికులకు నిరంతరం అందుబాటులో ఉంటూ అందరి మన్ననలు పొందిన మంచి నాయకుడు మెతుకు జలెందర్ రెడ్డి మృతితీరనిలోటని అతనిసేవలను స్మరించుకున్నారు. వారి కుటుంబానికి అన్నివిధాల అండగా ఉంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు జి రవీందర్ రెడ్డి, ఓ యాదగిరి, విజయ్ కుమార్, రాజి రెడ్డి, ఎల్లయ్య, కనకసేన, శ్రీనివాస్ రెడ్డి, ఏవిఎన్ రెడ్డి, చంద్ర శేఖర్,ఒగ్గుల సారయ్య,గబ్బెట సుధాకర్,కృష్ణం రాజు,వాసం శ్రీధర్,అన్వర్ పాషా,సందీప్,సురేందర్ రెడ్డి, పసరగొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహిషాసుర మర్ధిని దేవి అవతారంలో దుర్గాదేవి





**స్టేషన్ ఘన్పూర్/అక్టోబర్1 (జర్నలిస్ట్ వార్త) :** మండలంలోని తాటికొండ గ్రామంలో గల శ్రీ కనకదుర్గా దేవి అమ్మవారి దేవాలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవముల సందర్భంగా పదవ రోజు బుధవారం రోజున శ్రీ మహిషాసుర మర్దిని దేవి అవతరంలో దుర్గా దేవి అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృత అభిషేకం, నిత్యహెూమం, నిత్య పూర్ణాహుతి, కుంకు మార్చన,తదితరపూజలు అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రం దుర్గామాత దేవాలయం వద్ద అర్చకుడు మహిళలతో కుంకుమ పూజ చేయించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీదుర్గాదేవి అమ్మవారి ని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు, దేవలయ ధర్మ కర్తల మండలి సభ్యులు, భవాని మాల దీక్ష తీసుకున్న సభ్యులు భవానిమాల దీక్ష తీసుకున్న సభ్యులు పండుగ రాజేశ్వర్, పండగ బుచ్చయ్య, పండుగ కనకయ్య, పర్శ రాజు,పండుగ రవి, పండుగ సత్తయ్య,పండుగ గణేష్, కుంట రమేష్,శ్రీపతి రాజు, మారపాక నాగరాజు, శ్రీ సీతారామచంద్రస్వామి దేవ స్థానం చైర్మన్ పండుగ భద్రయ్య, భక్తులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ పంచాయతీ రిజర్వేషన్‌తో

# రాజకీయ గణితం తారుమారు

## గతంలో బీసీ రిజర్వేషన్ -ఇప్పుడు ఎస్సీ జనరల్
## ఆశావాహుల్లో ఆందోళన - గ్రామంలో కొత్త చర్చలకు తెర

**హనుమకొండ బ్యూరో/అక్టోబర్1(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ గ్రామపంచాయతీ ఈసారి ఎస్సీ జనరల్గా రిజర్వేషన్ కావడంతో, గ్రామ రాజకీయాలు కొత్త మలుపు తిరుగుతున్నాయి. గత ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ ఉండటంతో బీసీ వర్గానికి చెందిన అనేక మంది ఆశావాహులు ముందుగానే ప్రజల్లోకి వెళ్లి, పేద ప్రజలకు సహాయం చేస్తూ తమ బలాన్ని పెంచుకున్నారు. తిరిగి అదే రిజర్వేషన్ వస్తుందని ఆశించి, కొన్ని సంవత్సరాలుగా శ్రమించిన వారిలో తీవ్ర నిరాశ నెలకొంది.




### బీసీ నేతలకు ఊహించని ఎదురుదెబ్బ

ఎన్నికల సమీకరణలు తమవైపే ఉంటాయని భావించిన బీసీ వర్గ నాయకులు, రిజర్వేషన్ మార్పుతో ఒక్కసారిగా శూన్యంలో నిలిచినట్లు అయ్యారు. పేదలకు సాయం చేయడం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం, వ్యక్తిగత సొమ్ము వెచ్చించడం %-% ఇవన్నీ వృథా అయినట్టయిందా? అనే ఆందోళన ఆశావాహులలో వ్యక్తమవుతోంది. మళ్లీ తమకు అవకాశం రావాలంటే మరో ఐదు సంవత్సరాలు వేచి చూడాలా? లేక కొత్తగా ఏర్పడుతున్న రాజకీయ సమీకరణల్లో తాము ఏదో రకంగా చోటు సంపాదించుకోవాలా? అన్న గందరగోళం కనిపిస్తోంది.

### గ్రామంలో చర్చనీయాంశం

"మళ్లీ బీసీ రిజర్వేషన్ వస్తుందని అనుకున్న వాళ్లు ఇప్పుడు ఏం చేస్తారు?" అనే ప్రశ్న గ్రామంలో ప్రతి వర్గంలో వినిపిస్తోంది. ఒక్కసారిగా మారిన రిజర్వేషన్‌తో ఎస్సీ వర్గ నాయకులకు అవకాశాలు విస్తరించగా, బీసీ నేతలు పక్కనపడే పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల గ్రామ రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోతున్నాయి.

### ఎస్సీ%-%బీసీ అనుబంధం కసరత్తు

ఇక రాబోయే ఎన్నికల్లో ఎస్సీ అభ్యర్థులకు బీసీలు సహకరిస్తారా? లేక స్వతంత్రంగా బీసీ వర్గం కొత్త సమీకరణలు చేస్తుందా? అనేది పెద్ద ప్రశ్నగా మారింది. స్థానికంగా సామాజిక బంధాలు, కుల సంబంధాలు బలంగా ఉండటంతో బీసీలు ఎస్సీలకు సహకరించే అవకాశమూ ఉన్నట్లు గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. అయితే, కొందరు బీసీ నేతలు మాత్రం స్వతంత్ర ప్రభావం చూపించడానికి సిద్ధమవుతున్నారని సమాచారం.

### కొత్త రాజకీయ సమీకరణాలకు వేదిక

ఎస్సీ వర్గానికి చెందిన యువత, నాయకులు ఇప్పుడు బలంగా రంగప్రవేశం చేస్తున్నారు. ఇప్పటివరకు వెనుకబడి ఉన్న నాయకత్వం, రాబోయే ఎన్నికల్లో కీలక పాత్ర పోషించే అవకాశం ఉందని గ్రామ పెద్దలు అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా, ప్రధాన పార్టీల నుంచి కూడా ఎస్సీ వర్గ నాయకులను ప్రోత్సహించే ప్రయత్నాలు ముమ్మరమవుతాయని అంచనా.

### ఆగామి ఎన్నికల్లో ఆసక్తికర సమరం

ధర్మసాగర్ పంచాయతీ రిజర్వేషన్ మార్పు అనూహ్య పరిణామమని చెప్పాలి. ఒక వర్గం ఆశలు ఆవిరైన చోట మరో వర్గం ఉత్సాహంతో ముందుకొస్తోంది. రాబోయే ఎన్నికల్లో అభ్యర్థుల కసరత్తులు, కూటములు, ప్రజాభిప్రాయాలు %-% అన్నీ కలిపి గ్రామ రాజకీయాలను మరింత వేడెక్కించనున్నాయి.

ధర్మసాగర్ పంచాయతీ రాజకీయాలు ఇకపై ఎవరు ముందుకొస్తారు? ఎవరు వెనుకబడతారు? అన్న ప్రశ్నలతోపాటు ఎస్సీలకు బీసీలు సహకరిస్తారా? లేక విడిపోయి కొత్త సమీకరణలు కుదుర్చుకుంటారా? అన్నది కీలక అంశంగా మారనుంది.



సీనియర్ జర్నలిస్ట్
కొట్టే లెనిన్‌సుధాకర్

# సంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థలకు ఎన్నికల దృష్ట్యా

# జిల్లా పోలీసు యంత్రంగం అప్రమత్తంగా ఉండాలి..

**సంగారెడ్డి అక్టోబర్ 1(జర్నలిస్ట్ వార్త):** జిల్లా పోలీసు అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ స్థానిక సంస్థలకు ఎన్నికలకు నోటిఫికేషన్ రావడంతో తేది: 01.10.2025 నాడు జిల్లా పోలీసు కార్యాలయం నుండి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నందు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ గారు మాట్లాడుతూ.. ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వాహణే లక్ష్యంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి ప్రతి ఒక్క అధికారి బాధ్యతగా యుతంగా వ్యవహరించాలని అన్నారు. ఎస్.హెచ్.ఓ లు, తమ ఏరియాలో గల అన్ని పోలింగ్ లొకేషన్స్, పోలింగ్ స్టేషన్స్, లను సందర్శించి, పోలింగ్ రోజు ఎలాంటి ఇబ్బందులు తలెటకుండా అన్నిరకాల ఏర్పాట్లను చేయించాలన్నారు. గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన, వారిని సత్:ప్రవర్తన కోరుతూ ముందస్తూ




బౌండ్ ఓవర్ చేయాలని, ఎన్నికలను ప్రభావిత చేసే డబ్బు, మద్యం, మరే ఇతరములు అక్రమ రవాణా జరగడానికి విలులేకుండా ఎన్ఫోర్స్మెంట్ డ్యూటీలు నిర్వహించాలని అన్నారు. విలేజ్ పోలీసు అధికారి తమ కేటాయించిన గ్రామలపై పూర్తి అవగాహన కలిగి ముందస్తూ సమాచారాన్ని సేకరించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పట్ల సామాన్య ప్రజల్లో నమ్మకం కలిగించడంలో పోలీసులుగా మన భాద్యత ఎంతగానో ఉందన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికలు శాంతియుతంగా జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని, నగదు, మద్యం, యువతకు క్రికెట్ కిట్ లు మొదలగు ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పకడ్బందీగా చేపట్టాలని, ఎవరైనా ఓటర్లను ప్రలోభపెట్టే ఏలాంటి చర్యలకు దిగిన సంబంధిత వ్యక్తులపై యం.సి.సి ఉల్లంగన కేసులు నమోదు చేయాలని అన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో అదనపు.ఎస్పీ రఘునందన్ రావ్, ఇన్స్పెక్టర్స్, సదా నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, రమేష్, తదితరులు ఉన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన సీఐ డి విశ్వేశ్వర్



గీసిగొండ మండలంలో సిఐ గా బాధ్యతలు స్వీకరిస్తున్న డి విశ్వేశ్వర్

**గిసుగొండ/అక్టోబర్1(జర్నలిస్ట్ వార్త):** గీసిగొండ సీఐగా విశ్వేశ్వర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. మట్కా, గుట్కా, పేకాట, ఇసుక అ క్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తేలేదన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలందరూ దసరా పండుగను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి గొడవలు లేకుండా జరుపుకోవాల అన్నారు. స్థానిక సంస్థల ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నం దున ఎవరైనా చట్ట వ్యతిరేక పనులు చేస్తే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎలాంటి అల్లర్లకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో ప్రతి ఒక్కరు సంతోషంతో పండుగను జరుపుకోవాలని కోరారు. గీసిగొండ ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన సీఐకి ఎస్సై, సిబ్బంది అభినందనలు తెలిపారు.

# నూతన ఎస్సైగా వంశీ కృష్ణా బాధ్యతల స్వీకరణ




సంగెం మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరిస్తున్న వంశీకృష్ణ

**సంగెం/అక్టోబర్1(జర్నలిస్ట్ వార్త):** సంగెం మండల పోలీసుస్టేషన్ సబ్ఇన్సపెక్టర్గా వంశీ కృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమా లు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఎలాంటి ఆల్లర్లకు తావు ఇవ్వకుండా మండల ప్రజలు దసరా ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా జరుపుకోవాలని సూచించారు. చట్టపరమైన వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా సంగెం మండల ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రామారావు



జఫర్ గడ్ మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరిస్తున్న రామారావు

**జఫర్ గడ్/అక్టోబర్1(జర్నలిస్ట్ వార్త):** జఫర్ గడ్ మండల నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా రామారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సైరామారావు మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. మండలంలో శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీసు సిబ్బందికి సహకరించాలని అన్నారు. దసరా పండగ సందర్భంగా ప్రజలందరూ శాంతిభద్రతలకు భంగం కలిగించకుండా వైభవంగా దసరా ఉత్సవాన్ని జరుపుకోవాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదని వెల్లడించారు. ఈ సందర్భంగా జఫర్ గడ్ మండల ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# బాసరలో ఘనంగా శరన్నవరాత్రి

## వేడుకగా అక్షరాభ్యాసాలు

**నిర్మల్, అక్టోబర్ 1(జర్నలిస్ట్ వార్త):** పముఖ పుణ్యక్షేత్రం బాసరలో దేవీ శరన్నవరాత్రులు వైభవంగా సాగుతున్నాయి. చదువులతల్లి సరస్వతి దేవీ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం సందర్బంగా అక్షరాభ్యాసాలు కూడా జోరుగా సాగాయి. ఈ సందర్భంగా బాసర ఆలయానికి భక్తజనం పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. చిన్నారులకు పెద్దఎత్తున అక్షరాభ్యాసాలు చేయిస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచి చిన్నారులకు అక్షరాభ్యాసాలు ప్రారంభమయ్యాయి. వేకువజాము నుంచే అమ్మవారి వేదపారాయణం నిర్వహణ చేపట్టారు. ఏటా బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో శారదీయ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతాయి. రాష్ట్రం నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అటు రైల్వే స్టేషన్లో భక్తుల సందడి కనిపించింది. బాసర సరస్వతీ అమ్మవారిని మూల నక్షత్రంలో దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకంతో సోమవారం భారీగా తరలివచ్చారు. ఆరోజు అక్షరాభ్యాసాలు కూడా పెద్ద ఎత్తున చేపట్టారు.

-----------------

# 3నఅలయ్ బలయ్ కార్యక్రమం

## ప్రముఖులకు దత్తాత్రేయ ఆహ్వానం

**హైదరాబాద్, అక్టోబర్ 1(జర్నలిస్ట్ వార్త):** దసరా సందర్భంగా ఏటా నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమాన్ని 3న నిర్వహిస్తున్నామని అలయ్ బలయ్ ఫౌండేషన్ చైర్మన్బండారు విజయలక్ష్మి తెలిపారు. దత్తాత్రేయ తనయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్లో జరిగే ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్గా హాజరవుతారని ఆమె వెల్లడించారు. ఏటా అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. రాష్ట్ర ఉద్యమకారులకు, ప్రముఖులకు సన్మానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రపతి సహా పలువురు ప్రముఖులకు దత్తాత్రేయ స్వయంగా ఆహ్వానాలు అందించారు. గవర్నర్గా పదవీకాలం ముగియడంతో ఆయన స్వయంగా కార్యక్రమం చేపట్టారు.



-----------

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలివ్వరా

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ ఆర్ఎస్పీ

**హైదారబాద్ అక్టోబర్ 1(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ సర్కార్పై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కన్నెర్ర జేశారు. పలు ప్రభుత్వ సంస్థల్లో పని చేస్తున్న పార్ట్ టైమ్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమయానికి జీతాలు రాక అవస్థలు పడుతున్నారని ఆర్ఎస్పీ ధ్వజమెత్తారు. గత ఐదు నెలల నుండి సంక్షేమ గురుకులాల్లో పని చేస్తున్న పార్ట్ టైం ఉద్యోగస్తులకు జీతాలు రాలేదు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు. చిరు కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా రాలేదని ధ్వజమెత్తారు. ఈ దసరాకు వాళ్ల కుటుంబాల పరిస్థితి ఏంటి?బంధువులు ఇంటికొస్తే ఏం పెట్టాలె వాళ్లకు? అని సర్కార్ను ఆర్ఎస్పీ నిలదీశారు.

కేవలం మీరు, మీ దగ్గరున్న బడా కాంట్రాక్టర్లు మాత్రమే మొబిలైజేషన్ అడ్వాన్సు తీసుకొని ఆనందంగా ఉంటే చాలా సీఎం రేవంత్ రెడ్డి గారు? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

# కెసిఆర్ పాలనపై నోరుపారేసుకునే వారికి

## జాతీయ నేరగణాంక నివేదిక చెంపపెట్టు

## ఎక్స్ వేదికగా హరీష్ రావు వెల్లడి

**హైదారబాద్, అక్టోబర్ 1(జర్నలిస్ట్ వార్త):** కేసీఆర్ పాలన గురించి నోరు పారేసుకునే వారికి జాతీయ నేర గణాంక విభాగం నివేదిక చెంపపెట్టు సమాధానమని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. 2014లో రైతు ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉన్న తెలంగాణ నేడు 14వ స్థానానికి పరిమితమైందన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నదాతల ఆత్మహత్యలు రికార్డు ఉస్థాయిలో 95.84 శాతం తగ్గాయని చెప్పారు. రైతును రాజును చేయాలన్న కేసీఆర్ సంకల్పానికి, చేసిన నిర్విరామ కృషికి వచ్చిన ఫలితమని చెప్పారు. కేసీఆర్కు రైతుకు ఉన్నది పేగు బంధం, ఆత్మ బంధం అయితే.. కాంగ్రెస్కు ఉన్నది కేవలం ఓటు బంధం మాత్రమేనని విమర్శించారు. '2014లో 1347 రైతు ఆత్మహత్యలు నమోదు కాగా, 2023 నాటికి 56కి తగ్గుదల. 2014లో రైతు ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉన్న తెలంగాణ నేడు 14 వ స్థానికి పరిమితం. 2023లో దేశవ్యాప్తంగా 10,786 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోగా అందులో తెలంగాణ వాటా కేవలం 0.51 శాతం. 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నదాతల ఆత్మహత్యలు రికార్డు స్థాయిలో 95.84 శాతం తగ్గుదల. ఇవి మాటలు కాదు, కేసీఆర్ తిరగరాసిన రికార్డులు, కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్న వాస్తవాలు అన్నారు. రైతును రాజు చేయాలన్న కేసీఆర్ సంకల్పానికి, వారు చేసిన నిర్విరామ కృషికి వచ్చిన ఫలితం అన్నారు. స్వరాష్ట్రంలో ఒక్కో పథకంతో వ్యవసాయరంగానికి జీవం పోశారు. సాగును బాగు చేశారు. రుణమాఫీతో రైతన్నకు ధీమా దొరికింది. రైతు బంధు బంధువు అయ్యింది. రైతు బీమా కొండంత భరోసా ఇచ్చింది. 24 గంటల ఉచిత విద్యుత్తు వెలుగులు నింపింది. పంట కొనుగోళ్లతో ప్రోత్సాహం అందింది. కాళేశ్వరం ప్రాజెక్టుతో సాగునీటి గోస తీరింది. మిషన్ కాకతీయతో చెరువుల పునరుద్ధరణ జరిగింది. భూగర్భ జలాలు ఉబికి బీడు భూములను పంట పొలాలుగా మార్చింది. ఉమ్మడి పాలనలో నిత్య దుర్భిక్షం, సాగు విధ్వంసం, వలసల దురవస్థ, ఆత్మహత్యల దౌర్భాగ్యం..తెలంగాణ. స్వరాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులతో సుజలమై, ధాన్యపురాశులతో సుఫలమై, సాగుభూమి సస్యశ్యామ లమై.. కేసీఆర్ పాలనలో విరాజిల్లింది తెలంగాణ. తెలంగాణను అన్నంగిన్నెగా దేశానికే ఆదర్శంగా నిలిపింది కేసీఆర్. ఆత్మహత్యల తెలంగాణను, అన్నపూర్ణగా మార్చింది కేసీఆర్. కేసీఆర్ పాలన గురించి నోరు పారేసుకునే వారికి ఇది చెంపపెట్టు సమాధానం. కేసీఆర్ కు రైతుకు ఉన్నది పేగు బంధం, ఆత్మ బంధం అయితే.. కాంగ్రెస్ కు ఉన్నది కేవలం ఓటు బంధం.' అని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.



-----------------

# కురుమలంతా ఐకమత్యంగా ఉండాలి



**నర్సంపేట/అక్టోబర్1 (జర్నలిస్ట్ వార్త)**

నర్సంపేట నియోజకవర్గంలో ని కురుమ కులస్తులంతా ఐకమత్యంగా ఉండాలని బీరప్ప కురుమ కులసంఘం అద్యక్షుడు బుడిగొండ బిక్షపతి పిలుపునిచ్చారు. బీరప్ప కురుమ కుల సంఘం తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డులో ని అమర వీరుల స్థూపం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ఒగ్గు కళాకారుల ప్రదర్శనలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని గ్రీన్ రీసార్ట్ లో బీరప్ప కురుమ కుల సంఘం వార్షికోత్సవ సభ జరిగింది. ఈ సభలో డివిజన్ అధ్యక్షులు బిక్షపతి మాట్లాడుతూ డివిజన్ లో అత్యధిక శాతం వున్న కురుమలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని,అన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు గా వాడుకుంటాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటైనా కురుమ లంతా ఐకమత్యంతో ముందుకు సాగాలని మన హక్కులు సాదించుకోవాలని అన్నారు. ఈసభలో కెంచ కుమారస్వామి, కాట్ల భద్రయ్య, కోరె సుదాకర్, కంకల పృథ్వి, కంచు ప్రభాకర్ , చీర అశోక్, బాల్ రాజ్, కోరె కుమారస్వామి, చీర అశోక్, దయ్యాల బాల రాజ్, దయ్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి సిద్ధం



**సత్తుపల్లి/అక్టోబర్2(జర్నలిస్ట్ వార్త):** స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి సిద్ధంగా ఉందని జడ్పిటిసి ప్రబారి సుదర్శన్ మిశ్రా అన్నారు. బుధవారం భారతీయ జనతా పార్టీ సత్తుపల్లి రూరల్ మండలం కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు సాలి శివ కృష్ణ ఆధ్వర్యంలోభారతీయ జనతా పార్టీ నియోజకవర్గ పార్టీ ఆఫీసులో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి జడ్పిటిసి ప్రబారి సుదర్శన్ మిశ్రా హాజరై మాట్లాడుతూ సత్తుపల్లి మండలం లో జరుగు జడ్పిటిసి-1, ఎంపిటిసి-13, సర్పంచ్ ఎన్నికలు కు రిజర్వేషన్ పరంగా అభ్యర్థులందరూ భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నార అని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మీనారాయణ, స్టేట్ కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, అధికార ప్రతినిధి పడగల మధుసూదన్ రావు, బీజేవైఎం జిల్లా కార్యదర్శి పాల సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు వసంతరావు, మెరుగు శేషగిరి పాల్గొన్నారు.

# ఉనికిచర్ల-రాపకపల్లి రహదారి బీభత్సం

## ప్రజల ఇబ్బందులు వెంటనే పనులు పూర్తి చేయాలి - మైదం రవి డిమాండ్



**హనుమకొండ బ్యూరో/అక్టోబర్1 (జర్నలిస్ట్ వార్త):** ధర్మసాగర్ మండలంలోని ఉనికిచర్ల నుండి రాపకపల్లి గ్రామానికి వెళ్లే రెండు కిలోమీటర్ల రహదారి దారుణ స్థితిలో ఉందని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు మైదం రవి మండిపడ్డారు. బుధవారం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం నాసిరకంగా రహదారి వేసినందున ఈరోజు అది పూర్తిగా అస్తవ్యస్తమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం రాగానే బస్సు సౌకర్యం లేకపోవడంతో పాటు రోడ్డు గండాలు, కంకర తేలిపోవడం వలన గ్రామస్తులు ప్రాణాలనే పణంగా పెట్టి ప్రయాణం చేస్తున్నారని వాపోయారు. పలువురు ప్రమాదాలకు గురై గాయాలు బారిన పడిన ఘటనలు చోటుచేసుకున్నాయని గుర్తు చేశారు. గ్రామస్థులు, యువత పలుమార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా కాంట్రాక్టర్, స్థానిక ఎమ్మెల్యే స్పందించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలపై కనీస శ్రద్ధ పెట్టని ప్రజాప్రతినిధులను ప్రశ్నించాల్సిన సమయం వచ్చిందని మైదం రవి హెచ్చరించారు.

తక్షణమే స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ పరిశీలించి రహదారి పనులను పూర్తి చేయాలని ఆయన గట్టిగా కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు గంగారపు ఎల్లాస్వామితో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ దసరా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

## -స్టేషన్ ఘన్పూర్ సిఐ వేణు



**స్టేషన్ ఘన్పూర్/అక్టోబర్1 (జర్నలిస్ట్ వార్త) :** మండలంలోని అన్ని గ్రామాల ప్రజలందరూ దసరా పండుగను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి గొడవలు లేకుండా జరుపుకోవాలని స్టేషన్ ఘన్పూర్ సిఐ జి వేణు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ స్థానిక సంస్థల ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నం దున ఎవరైనా చట్ట వ్యతిరేక పనులు చేస్తే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎలాంటి అల్లర్లకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో ప్రతి ఒక్కరు సంతోషంతో పండుగను జరుపుకోవాలని కోరారు. స్టేషన్ ఘనపూర్ ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు వినయ్ కుమార్, రమేష్,రాజేష్,మనీషా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.